# ప్రలోభ పెట్టి మతమును మార్చవద్దు.

దేవుడు మనిషిని ఒక మతములో పుట్టిస్తే, మనిషి దేవునికీ దేవుని జ్ఞానమునకు మతమును చేర్చి, ఇదే నిజమైన మతమూ, ఇదే నిజమైన దేవుడు అని చెప్పి, ఉన్న మతమును వీడి తమ మతములోనికి చేరమని బోధించి, మనిషి పుట్టిన మతమును మార్చుచున్నారు. అలా మారని వారిని వారి పరిస్థితులనుబట్టి ప్రలోభపెట్టి మతమును మారునట్లు చేయుచున్నారు. రెండు విధానములలో ఏ విధముగా మతమును మార్చినా, అది దేవున్ని దేవుని జ్ఞానమును కించపరచడమే కాగలదు. అందువలన ఒక విధానము దైవద్రోహము కాగలదు. మరియొక విధానము మహాపాపము కాగలదు. అయినా వీటిమీద దృష్టిలేని వారు తమ మతమును పెంచుకోవడమే ముఖ్య ఉద్ధేశ్యముగా పని చేయుచున్నారు.

మా మాటకు సాక్ష్యముగా అనంతపురములో వృద్ధాశ్రమమును నడుపుచున్న ఒక క్రైస్తవ సంస్థ వృద్ధులకు ఆశ్రయము కల్పించునట్లు పని చేయుచూ, అందులో హిందూ వృద్ధులకు ఉచిత భోజనము, ఉచిత సౌకర్యమును కల్పించి ప్రలోభ పెట్టడము ద్వారా, ఎందరో హిందువులు ప్రలోభపడి ఆ వృద్ధాశ్రమములో చేరడము జరుగుచున్నది. అలా చేరిన వారందరూ క్రైస్తవ ప్రార్థనలు చేయడము, క్రైస్తవులుగా మారిపోవడము జరుగుచున్నది. అలా మారిన వారందరూ క్రైస్తవులుగానే పరిగణింపబడియుండుట వలన, వారు చనిపోయిన తర్వాత కూడా వారు ఏర్పరచిన స్మశానములోనే పాతిపెట్టడము జరుగుచున్నది. అక్కడికి పోయి క్రైస్తవులుగా తయారైన హిందువులు బయటికి వచ్చి హిందూ దేవుళ్ళు మాకు ఏమి మంచి చేయలేదు. హిందూ దేవుళ్ళకంటే క్రైస్తవ దేవుడే మాకు మంచి చేశాడు. పైసా ఖర్చు లేకుండా హాయిగా బ్రతుకుచున్నాము. భోజనము, టిఫెన్ అన్నీ రుచిగా దొరుకుతున్నాయి. రోగాలు వస్తే వైద్యము ఉచితముగా దొరుకుతుంది. చనిపోతే అదే కంపౌండులోనే సమాధి చేస్తారని చెప్పి, ఇతరులను కూడా వారి మాటలకు ఆకర్షితులగునట్లు చేయుచున్నారు.

మాకు మతముల మీద ద్వేషము లేదు. అన్ని మతములు సమానమే అని భావించు మాకు మతమార్పిడి ఏమాత్రము సరిపోదు. దేవుడు అన్నీ తెలిసి మనిషిని ఒక మతములో పుట్టిస్తే, దేవుని కార్యమునకు వ్యతిరేఖముగా మనిషి మరొక మతములోనికి పోవడము పెద్ద తప్పు, క్షమించరాని పాపము. ఇదే విషయమునే **ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు "మతమార్పిడి దైవద్రోహము, మహాపాపము"** అని గ్రంథములో వ్రాశారు. దైవ ద్రోహమైన మతమార్పిడి మానుకోమని చెప్పుచూ, ఇంతవరకు చేర్చుకొన్న హిందువులను హిందువులుగానే తమ వృద్ధాశ్రమమునుండి బయటికి పంపమని కోరుచున్నాము. లేనిచో ఇందూ జ్ఞానవేదిక తరపున వేయిమందితో క్రైస్తవ వృద్ధాశ్రమము ముందర ధర్నా చేసి, మా నిరసన తెలుపవలసి వస్తుంది. ఈ విషయమును గౌరవ పూర్వకముగా క్రైస్తవ వృద్ధాశ్రమము వారికి తెలియజేయుచున్నాము.

ఇట్లు

**ఇందూ జ్ఞానవేదిక మరియు ప్రబోధ సేవాసమితి.**

**ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)**

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా)